# మత్తుగా తాగితే?

డాక్టర్ వాలిన్స్ నావికాదళంలో సర్జన్‌గా పనిచేసి రిటైరయ్యాడు. నేనేమో మిలిట్రీలో డాక్టర్‌గా పనిచేసి ఇటీవలే మా సొంతవూరు చేరుకున్నాను. విడివిడిగా విశ్రాంతి పుచ్చుకొంటున్న ఈ తరుణంలో ఏంతో కాలానికి మేమిద్దరం కలుసుకున్నాము.

రోల్‌పార్ట్ తీర ప్రాంతానికి దగ్గరవున్న మా గ్రామంలోని ఇంట్లో కూచుని వున్నాము. నేను డాక్టర్ వాలిన్స్ గ్లాసులో కొంచెం బ్రాందీ పోసాను.

డాక్టర్ బ్రాండీ నిండిన గ్లాసును పట్టుకుని బంగారపు నురుగులావున్న దాన్ని తన కళ్ళ ఎదుట పట్టుకుని వెలుగుతున్న పెట్రోమాక్స్‌ను చూసాడు. వేలితో నాలుకపై రెండు బ్రాందీ చుక్కలు వేసుకుని డా. వాలిన్స్ అన్నాడు చివరికి—"ఎంత ఆనందాన్ని నింపుకున్న విషయం ఇది! జాతులకు జాతులనే తన ఆకర్షణతో-రుచితో-మత్తుతో సర్వనాశంచేసిన ఈ నమ్మకద్రోహపు పానీయం సంగతి నీకు తెలుసుకదూ?"

"అయినా నీకేం తెలుస్తుందిలే దీనిశక్తి"—అంటూ డాక్టర్ ఒక్కగుక్కలో ఆ బ్రాందీ తాగి, గ్లాసును టేబుల్‌పై పెట్టాడు—"నువ్వు నవలల్లో చదివేమో! నేను స్వయంగా చూసాను. ఒక ఆటవిక కొండజాతి దీని మూలాన్నే నాశనమై పోయింది. ఎర్రగడ్డం ఇంగ్లీషు నావికులు సరఫరాచేసిన సారాను పొట్ట నిండా తాగి మొత్తం తెగ ఊడ్చుకపోయింది"

డాక్టర్ వాలిన్స్ ఆ తర్వాత తాను చూసిన మరో విషాద సంఘటనను చెప్పుకపోతున్నాడు-"మన దేశంలోనే ఒక ఊళ్లో జరిగిన దారుణమైన సంఘటన ఇది...........

నీకు తెలుసుకదూ! మా బాబాయి చనిపోతూ ఆ ఊళ్లోవున్న ఇల్లు నాపేర రాసిపోయాడు. ఆ రోజుల్లో మూడు నెలల సెలవులపై కులాసాగా గడుపుదామని ఆ ఊరికే వెళ్ళాను. ఆ ఊరు సముద్ర తీరానికి చాలా దగ్గర. రాత్రిపగలల్లా సముద్రం గాలి ఈలవేస్తున్నట్టు వీచేది. అక్కడక్కడ ఎప్పుడో పాతిన పెద్ద పెద్ద రాతి స్తంభాలు ఉన్నాయి. పెద్ద పెద్ద ఆకారాల్లో ఉన్న ఆ స్తంభాలకి గాలి కొట్టుకుని వాటి నిశ్శబ్దాన్ని—ఆకారాన్ని భగ్నం చేస్తూ ఉండేది. ఆ రాతి స్తంభాలను దేవుళ్లుగా ఊహించుకొని వాటికి ప్రాణంవచ్చి పెద్దపెద్ద అంగలతో ఊరి పైకి విరుచుకు పడ్డట్టు కాకుంటే రాతి రెక్కలతో స్వర్గానికీ ఎగిరిపోతున్నాయనుకునేవాణ్ణి.

చాలా వరకు అక్కడి మగవాళ్ళవృత్తి సముద్రంతో చేపలు పట్టడం. వాళ్లు పడవలని కబళించడానికి భయంకర సముద్రం ఆకుపచ్చ బూడిదరంగు ముఖంతో పైనబడి వాళ్ళను గోళీల్లా మింగేసేది. చేపలు పట్టే నావల్లో ప్రతిరోజు వాళ్ళు నిర్భయంగా మత్తుగా తాగి వెళ్ళవారు. వాళ్ళు మామూలుగా అనుకునే వాళ్ళు— "సీసా నిండుగా ఉంటే చాలు నీకు తీరాన వున్నకొండలు కనబడతాయి. కాని అది ఖాళీ కాగానే ఇక నీకేమి కనబడవు"

ఏగుడిసెలోకి వెళ్ళినా తండ్రి కనబడడు. ఇంటావిడను నీభర్త ఏమయ్యాడని అడిగితే ఆమె పరవళ్ళు తొక్కుతూ తీరంవెంబడి నురగలు కక్కుతున్న చీకటి సముద్రాన్ని చూపెడుతుంది. ఒక రాత్రి మత్తుగా తాగి వెళ్ళాడు అంటే మళ్ళీ తిరిగి రాలేదని తెలిసిపోతుంది. పెద్దకొడుకు కూడా అంతే, ఆమెకు ఇంకా నలుగురు కొడుకులు వుంటారు. బలంగా బాగా ఎదిగిన వాళ్ళు. ఇక ఆ తర్వాత వాళ్ళ వంతుకూడా వస్తుందనే సంగతి మర్చిపోకూడదు మనం!

సరే ఏం చెప్పాను!- సెలవుల్లో ఒక రిటైరయిన నావికుడు నాతో నౌకరుగా ఉండేవాడు.

ఇంకా నాతో ఆ ఇంట్లో ముగ్గురు వుండే వాళ్ళు. ఆముగ్గురు ఒక కుటుంబం. నేను వెళ్ళిపోగానే ఆ ఇళ్ళను జాగ్రత్తగా కనిపెట్టుకొని వుండేవాళ్ళు ఇద్దరు అక్కచెల్లెళ్ళు, అందులో ఒకామె భర్త తోటమాలిగా పని చేసేవాడు

ఆ సంవత్సరం మా తోట మాలి భార్య కొడుకును ప్రసవించింది. క్రిస్‌మస్ పండగ దగ్గర పడుతున్నరోజులవి. ఆ ఊళ్లో ఒక చర్చి దానికో ఫాదరీ, ఇంకా జనాభా బాగానే ఉండేది.

ఒక దినం తోటమాలి సామెల్ వచ్చి 'మతాచారంగా నామకరణం చేయడానికి ఖర్చుకి కావాలి— కొంచెండబ్బు ఇవ్వండి, అని అడిగాడు మరి అవసరం కదా అని ఇచ్చాను.

నామకరణ మహోత్సవం డిసెంబరు నెలలో నిర్ణయించుకున్నారు. అది చలికాలం. ఎముకలు కొరికేస్తున్నచలి. సాయంత్రం కాగానే పాలిపోయిన మంచుతెర అంతులేకుండా భూమిపై సొంతం వాలిపోయింది. సముద్రం దూరంగా నల్లగా తెల్లని ఆకాశం అంచుతో కనపడేది. ఆ సముద్రం ఎప్పుడు ఆరాట పడుతున్నట్టు తన కెరటాలన్నింటిని కూడగట్టుకొని క్రూర జంతువులా తన పొరుగువాడిపై విరుచుకు పడుతుందా అనిపించేది.

రాత్రి ఎనిమిది గంటలకి సామెల్ తన వదిన మరియమ్‌తో నా దగ్గరికి వచ్చాడు. లావుగా వుండే మరియమ్ వెంటవాళ్ళ మంత్రసాని. శిశువును ఒక చిన్న బ్లాంకెట్‌లో చుట్టుకొని వచ్చింది. సామెల్ నన్నుకూడా "మీరు చూద్దురుగాని, రండి!" అన్నాడు.

మేము చర్చికి బయలుదేరాం. అప్పటికే కప్పుకున్న శాలువాను చించివేస్తున్న చలి. ఆ చల్లనిచలి చర్మాన్ని వొలిచేస్తున్నట్టుముఖాన్ని జివ్వన మండించివేస్తూ ఉంది, మా అందరికంటె ముందుగా నడుస్తున్న మంత్రసానిని—శిశువును చూసాను. అబ్బ! ఆ కొరికేస్తున్న చలిని ఆ శిశువు ఎలా భరిస్తున్నాడో?

చర్చికి చేరుకున్నాము. ఫాదరీ ఇంకా రాలేదు. అప్పుడు ఆ మంత్రసాని అక్కడే ఎదురుగా తలుపుదగ్గరకూర్చొని పసివానిపై దుస్తులు విప్పేయడం మొదలు పెట్టింది. మొదలను కున్నాను మూత్రంపోసి ఉంటాడు కాబోలని! కాని ఆ మంత్రసాని దెయ్యంలా ఆ శిశువును నగ్నంగా ఏమాత్రం బట్టలు లేకుండా రాయిపై మంచుగాలిలో పడుకోబెట్టింది. ఆమె చేస్తున్న పిచ్చిపనిని చూసి షాక్ తగిలినవాడిలా వెళ్ళి- "ఏయ్ నీకు పిచ్చిపట్టిందా— ఏమిటి వాడని చంపుతావా?"

ఆ ఆడది మాత్రం శాంతంగా జవాబు

చెప్పింది. "ఆహా! కాదండి! వాడు పేరుపె కోడానికి ముందు ప్రభువుకొరకు అ నగ్నంగా వేచి వుండాలండి."

వాడి తండ్రి, పెద్దమ్మ మహా భక్తి చూస్తూ నిలబడ్డారు. అది ఆచారం. ఆ ఆ రాన్ని పాటించకపోతే పిల్లవాడికి ఏ అన మైనా రావచ్చుట!

నాకు వొళ్ళు మండింది. సామెల్ ని తిడుత వెళ్ళిపోతానని బెదిరించాను.

బలవంతంగా ఆ శిశువుపై బట్ట కప్పాల ప్రయత్నించాను. కాని ఏంలాభం. ఆ మం సాని ఆ పసివాడ్ని అలానే నగ్నంగా మంచు తీసికొని దూరంగా వెళ్ళి నిలుచుంది,

ఈ పశువులని వదలి వెళ్ళిపోదామనుకుంట వుండగానే ఫాదరీ వస్తున్నట్టు కనబడ్డాడ ఫాదరీ వెంట ఒక కుర్రాడు 'పవిత్ర కలశ తీసుకొని వస్తున్నాడు.

మెల్లిగా వస్తున్న ఆయన దగ్గరికి పరుగె కోపంగావాళ్ళు చేస్తున్న పని ఏమిటోచెప్పా ఆయన ఏ మాత్రం ఆశ్చర్యపడకుం తొందరగా రావడానికి ప్రయత్నమైనా చే కుండా అన్నాడు- "మీరేమి చేస్తారు చెప్ప సార్? అది ఆచారం. దాన్నిమనం ఆపలే

"కనీసం తొందరగానన్నా వచ్చేయండి" నేను అరిచాను.

"తొందరగా ఏమాత్రంనడవలేదు" చల్ల అంటున్నాడు.

అతను చర్చి గదిలోకి వెళ్ళిపోయాడ మేము మాత్రం ఆ చలిలో వెలుపలే తలు దగ్గిర నిలబడ్డాం. ఆ కోరకేస్తున్న చలి ఏడ్వలేక బాధతో అరుస్తున్న ఆ శిశువుకం నేనే ఎక్కువబాధ పడుతున్నానేమో అని చింది.

చివరికి తలుపు తెరుచుకొంది. నామకరణ చేసేప్పుడు ఆ సర్వీసు అయ్యేంత వరకు శిశువును నగ్నంగా ఉండాల్సి వచ్చింది.

ఆ ఫాదరీ బైబిల్‌లోని మాటలు అర్థ లేకుండా వల్లెవేస్తూ తంతు జరుపుతున్నాడ అతడు మెల్లిగా ఏదో పవిత్రమైన తాబేలు కదులుతూ చదువుతున్నాడు.

ఎట్లాగో సర్వీసు అయిపోయింది. ఆ మం సాని గడ్డకట్టుకుని పోయిన శిశువును బట్ట చుట్టివేసింది. మళ్ళీ గుండెను తొలిచేసే అరు లతో ఆ పసివాడు ఆ బ్లాంకెట్‌లో చుట్ట కున్నాడు.

ఫాదరీ నాతో అన్నాడు- "దయచేసి ర ష్టర్‌లో సంతకం చేస్తారా?" ఆయన మా వినికోపించుకుండా మా తోటమాలివైపు తిరిగి "హు! ఇంకేం త్వరగా ఇంటికి వెళ్ళి ఆ కుర్రాణ్ణి వేడిచేయి. ఏమాత్రం ఆలస్యం చెయ్యొద్దు" అన్నాను.

ఒకవేళ అప్పటికే ఆలస్యం కాకుండావుంటే న్యుమోనియా రాకుండా ఉండటానికి ఏమీ చేయాలో వివరంగాచెప్పి పంపించాను. వాడితో వెళ్ళిపోయాడు. నేను చర్చి గదిలోకి ఫాదరీతో వెళ్ళాను.

నేను రిజిష్టర్‌లో సంతకం పెట్టగానే ఫాదరీ డబ్బు చెల్లించమన్నాడు.

సామెల్ డబ్బు ఎలాగూ ఇచ్చి వుంటాడనుకొని నేను ఏమి ఇవ్వనన్నాను. ఫాదరీ కోపంతో సర్టిఫికేట్ చింపేస్తానని నామ కరణం తతంగమంతా కొట్టేస్తానని భయ పెట్టాడు. అలా చేస్తే పబ్లిక్ ప్రాసిక్యూటర్‌తో కేసు పెట్టిస్తానని తిరిగి భయపెట్టాను. ఆ తర్వాత కొంత గగడ జరిగినతరువాత డబ్బు చెల్లించాను.

నేను ఇంటికి వెళ్ళగానే సీరియస్‌గా ఏమైనా జరిగిందా అని మహా ఆత్రుతతో సామెల్ ఇంట్లోకి వెళ్ళాను కాని ఇదేమిటి? సామెల్ వాడి వదిన, మంత్రసాని ఎవరూ ఇంకా తిరిగి రాలేదు

సామెల్ భార్య చలితో వణికిపోతూ మంచంపై పడుకుని వుంది. ఆకలితో అలమ టించి పోతోంది. పాపం! నిన్నటినుండి తిండి లేదు మరి!

"ఈ వెధవలంతా ఎక్కడికి వెళ్ళారు?" కోపంగా అడిగాను.

ఆమె ఏమాత్రము కోపం లేకుండా- "వాళ్ళంతా త్రాగడానికి వెళ్ళివుంటారు. పేరు పెట్టారు కదూ ఈరోజే మరి!"

అది ఆచారం. అప్పుడు నేనిచ్చున డబ్బు ఏమైపోతున్నాయో ఊహించాను. చర్చిలో చెల్లించాల్సినవి త్రాగుడికిఖర్చుపెడుతున్నారు.

ఆమెకు నా నౌకరుతో వేడిసూపు తెప్పించి ఇచ్చాను. ఆ గదలో వెచ్చగా ఉండేట్టు మంట వేసాను. కోపంతో ఆ గాడిదలు రాగానే బాగా తిట్టి రెండు తన్నాలనుకున్నాను. పాపం ఆ శిశువు ఏమైపోతాడోనని ఆరాట పడ్డాను.

రాత్రి పన్నెండు గంటలైనా వాళ్ళు వస్తా రేమో ఎదురుచూస్తూ మేల్కొని ఉండమని చెప్పి పక్కమీదికి చేరుకున్నాను. పక్కపై వాల గానే వెంటనే నిద్రపోయాను. మరి నాది నావి కుడికిఉండే నిద్రమత్తు!

ఉదయం కాగానే, షేవింగ్‌కి వేడి నీళ్ళతో నా నౌకరు వచ్చిలేపాడు. నిద్రలేస్తూనే అ గాను- "సామెల్ వాళ్ళు వచ్చారా?"

నౌకరు మొదట సంకోచిస్తూ అన్నాడు- "ఏం చెప్పమంటారండి. ఆ వెధవ సామెల్ బాగా తప్పతాగి వొళ్ళు తెలియకుండా రాత్రి మూడు గంటలకు వచ్చాడు ఇంటికి! ఆ లావు దయ్యం వదిన, మంత్రసాని కూడా మత్తుగా తాగి వున్నారు. ఆ గాడిదలంతా గొంతుదాకా తాగేసి ఎక్కడో ఏ గుంటలోనో పడి నిద్ర పోయి వుంటారు. అందుకే కిమ్మనకుండా వీళ్ళకి పత్తా లేకుండానే ఆ పసివాడు ప్రాణం వదిలాడు."

ఒక్క దూకుల్లో పక్కమీది నుండి క్రిందికి దూకాను. "ఏమిటీ పసివాడు చనిపోయాడా?"

"అవునండి సార్! పసివాడి శవాన్ని సామెల్ భార్యకియ్యగానే ఆమె ఏడ్వడం మొదలు పెట్టింది. వీళ్ళంతా కలిసి ఆమె దు:ఖం మరిపించాలని ఆమెకు కూడా త్రాగిం చారు."

"ఏమిటీ? ఆమెకు కూడా త్రాగించారా?"

"అవును సార్! పొద్దున్నే మరో సంగతి కనుక్కున్నానండి. సామేల్‌కి సారాయి, డబ్బు ఏదీ దొరక్కపోయే సరికి మీరు పెట్రోమాక్స్ లో పోయడానికి తెచ్చిన స్పిరిట్ నలుగురు కలిసి త్రాగేసారు. ఇంకేం ఆ సామెల్ భార్య చనిపోయే స్థితిలో వుంది".

వెంటనే దుస్తులు వేసుకొని ఆ పశువులనం దరినీ ఒక్కొక్కరినీ బుద్ధి వచ్చేటట్టు తన్నా లనుకొని చేతికర్ర తీసికొని మా తోటమాలి ఇంటికి వెళ్ళాను.

సామెల్ భార్య ఆఖరి శ్వాసలో ఉంది. స్పిరిట్ పారాఫిన్ ప్రభావం అది. పక్కలోనే గడ్డకట్టిన శిశువు శవం! సామెల్, వాడి వదిన, మంత్రసాని వొళ్ళుతెలియకుండా భూమిపై పడుకుని గుర్రు పెడుతున్నారు. వాడి భార్యను పరీక్షించి కావలసినదంతా చేసాను. అయినా ఆమె ఆ మధ్యాహ్నమే చనిపోయింది.

డాక్టర్ వాలిన్స్ చెప్పడం మానుకున్నాడు బ్రాందీ సీసాలో నుండి మరో డోస్ గ్లాసులోకి వంచుకున్నారు. మళ్ళీ మళ్ళీ పెట్రోమాక్స్ వెలుగులో ఆ బంగారు రంగు ద్రావకాన్ని గ్లాసుగుండా కాసేపు చూస్తూ వుండిపోయాడు ఆవెలుగు బ్రాందీలో రకరకాల కాంతి కిర ణాలను ప్రసరిస్తూ ఉంది. డాక్టరుగారు ఒక్క గుక్కలో ఆ భయంకర పానీయాన్ని తాగే సారు. ✱

మూలం: మొపాసా  అనువాదం: నిఖిలేశ్వర్